# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H/KL 14

సంపుటి 58 సంచిక 32

స్థాపితం: 1930

7-8-1987

శుక్రవారం

12 పేజీలు రూపాయి


# అల్లుళ్లకు అధికారాలు, లైసెన్సులు-

## ముఖ్యమంత్రి నైతికంగా సమాధానం చెప్పుకోలేని స్థితి!

మా హైదరాబాదు విలేఖరి

ముఖ్యమంత్రి కుటుంబ పెత్తనం తెలుగుదేశం ప్రభుత్వంపై రోజురోజుకు పెరిగిపోతున్నది. తెలుగుదేశం పార్టీకి ఒక అల్లుడు ప్రత్యేక కార్యదర్శి అయితే, మరొక అల్లుడు మొన్నటివరకు శాసన సభ్యుడుగా వుండి జూలైలో మంత్రి అయ్యారు. మూడవ అల్లుడు ఏ పదవీ లేదనే బెంగ లేకుండా ఆయనకు పత్రి(క) రాజా కోయంబత్తూరు చెందినవారు. రెండేళ్ళక్రితమే ముఖ్యమంత్రి కుమార్తె నిచ్చి వివాహం చేశారు. ఆయన ముఖ్యమంత్రికి అల్లుడు అయిన కొన్నాళ్ళకే దాగల్లు డిస్టిలరీస్‌ను కె. సి. పి. సంస్థకు, దాని అనుబంధ సంస్థలకు ఇప్పించడానికి ప్రయత్నించారన్న ఆరోపణ లున్నాయి. తర్వాత ఇప్పుడు మరిరెండు సంస్థల పనితీరుపై విచారణ జరపటానికి సభా సంఘాన్ని నియమించడానికి ఒప్పుకున్నారు.

ఇంకొకటి తీవ్రమైన సంచలనాత్మక సంఘటన వివరాలు గుక్కతిప్పుకుని ప్రతిన గాలా చేయడానికి దారితీసింది. ఈ లేఖను శ్రీ వేణుగోపాలాచారి నర్సాపురం గ్రామ సర్పంచ్ గంగాధర్ అనే ఆయన సంఘటన కొంతసేపు ఉత్కంఠతకు తెచ్చిపెట్టింది. ఇదివరకే ఇచ్చిన రెండున్నరలక్షల రూపాయలను శ్రీ చంద్రబాబునాయుడుకు ఇచ్చినానని,

మట ఇచ్చి ముఖ్యమంత్రి సంతృప్తికరు స్తున్నట్లు కనిపిస్తున్నది.

దాదాపు నాలుగుకోట్ల రూపాయల పెట్టుబడి కలిగిన టెలిఫోన్ పరికరాల కర్మాగారానికి ఆయనకు లైసెన్సు లభించింది. ఇది గత ఏడాది మాట. ఇటీవలనే మినీ స్టీల్‌మిల్లు లైసెన్సుకూడా ఆయనకు లభించింది. మినీ స్టీలుమిల్లు లైసెన్సులు లభించినవారిలో ముఖ్యమంత్రి చిన్న అల్లుడితోపాటు పలువురు తెలుగుదేశం ప్రముఖుల బంధువులు, స్నేహితులు కూడా వున్నారు.

ముఖ్యమంత్రి చిన్న అల్లుడు నరేన్ కర్మాగారాల విషయంలో ఆయనపై ఆరోపణలు వున్నాయి.

ముఖ్యమంత్రికి అల్లుడు కాకపోతే ఆయనకు ఆంధ్రప్రదేశ్‌లో ఈ లైసెన్సులు లభించేవా అన్న ప్రశ్న వేసు కుంటే-నియమనిబంధనలకు, నైతికవిలువలకు కూడా ఏమిటో బోధపడుతుంది. నరేన్‌రాజన్‌కు లైసెన్సులు ఇవ్వడంపై విచారణ జరపడానికి సభా సంఘం వేయమని అడిగితే ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు మొత్తం 16 ఏళ్ళ కాలానికి వర్తించేవిధంగా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ రాష్ట్ర ఎలక్ట్రానిక్ పరి(శ్రమల సంస్థల పనితీరుపై)

మైన ఆరోపణ శ్రీ చంద్రబాబునాయుడి విషయంలో వచ్చింది. నిర్మల్ (ఆదిలాబాదుజిల్లా) తెలుగుదేశం శాసనసభ్యుడు శ్రీ ఎస్. వేణుగోపాలాచారి వ్రాసినట్లు చెబుతున్న ఒక లేఖను కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ డి. కె. సమరసింహారెడ్డి మంగళవారంనాడు శాసనసభలో ప్రవేశ పెట్టి సంచలనం సృష్టించారు.

శ్రీ సమరసింహారెడ్డి ఈలేఖను సభలో ప్రస్తావన చేసినపుడు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఢిల్లీలో వున్నారు. స్పీకరు లేరు. తెలుగుదేశంపార్టీని ఎంతో ఇరకాటంలో, సందిగ్ధంలో పడవేసిన ఈ సభ 1986 అక్టోబరు 20వ తేదీన వ్రాసినట్లుగా వుంది. అది ఇంగ్లీషులో టైపుచేసివుంది.

సభ నిర్వహణలో చాకచక్యం చూపుతున్న స్పీకరు శ్రీ జి. నారాయణరావు వచ్చేవరకు దాదాపు రెండుగంటల పాటు సభ వాయిదా పడింది. తీవ్ర తర్జనభర్జనలు, సవాళ్ళు, ప్రతిసవాళ్ళు వినురుకున్న అనంతరం రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి న్యాయవిచారణకు ఒప్పుకున్నట్లు ప్రకటించారు.

కొన్నాళ్ళుగా స్తబ్ధంగావున్న శాసన సభ చర్చలలో మంగళవారంనాడు ఈ మిగత మూడులక్షల 25 వేలు కూడా వెంటనే ఏర్పాటు చేయవలసిందని, తన అంతరంగికుడు కావేటి శంకర్ అనే వ్యక్తిని పంపుతున్నానని వేణుగోపాలాచారి ఆలేఖలో గంగాధర్‌కు వ్రాసినట్లు ఆ లేఖలో వుంది.

లేఖ అసలుదా? నకిలీదా? అన్న అంశంతోపాటు ఈ ఆరోపణపైకూడా విచారణ జరపాలన్న కాంగ్రెస్ సభ్యుల డిమాండ్‌కుకూడా రెవిన్యూమంత్రి సమ్మతించారు. ఈ ఆరోపణలు, విచారణల ఫలితాలు చివరకు ఎలా వున్నప్పటికీ,

—కొరకు 7 వ పేజీలో

# బ్రహ్మానంద రెడ్డి షరతులు-
# పిసిసి అధ్యక్షతకు మరో అభ్యర్థి?

మా హైదరాబాదు విలేఖరి

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా వుండటానికి మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కొన్ని షరతులు విధించడంతో ఆయనపేరు వెనుకబడ్డట్టు కాంగ్రెసు వర్గాలలో గట్టి! శ్రీ బ్రహ్మానందరెడ్డిపేరు దాదాపు ఖాయమైనట్లేనని, రాష్ట్రంలో కాంగ్రెసు పూర్వవైభవాన్ని తెచ్చే బాధ్యత స్వీకరించడానికి ఆయనకూడా అంగీకరించారని కొన్నాళ్ళుగా రాష్ట్రకాంగ్రెసు వర్గాలలో వినిపించింది.

అయితే శ్రీ బ్రహ్మానందరెడ్డి కేంద్ర పార్లమెంటరీ బోర్డులో సభ్యత్వం ఇవ్వాలని, వచ్చే మార్చిలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలలో కాంగ్రెసు టిక్కెట్ ఇవ్వాలని షరతులు విధించినట్లు తెలిసింది.

అయితే శ్రీ బ్రహ్మానందరెడ్డి విధించినట్లు చెబుతున్న రెండు షరతులలో రాజ్యసభ టిక్కెట్టుసంగతి అట్లావుంచినా పార్లమెంటరీబోర్డు సభ్యత్వంవిషయంలో కేంద్రనాయకత్వం సుముఖంగా లేదని తెలిసింది. కేంద్ర కార్యవర్గంలో పిసిసి అధ్యక్షులు అందరూ ప్రత్యేక ఆహ్వానితులుగా వుంటారు కాబట్టి దానితో ఆయన సరిపెట్టుకుంటే బాగుంటుందని కేంద్ర నాయకులు అనుకుంటున్నట్లు తెలిసింది.

పైగా రాష్ట్రానికి చెందిన శ్రీ పి. వి. నరసింహారావు ఇప్పటికే కేంద్ర పార్లమెంటరీ బోర్డులో సభ్యులుగా వున్నారు. ఆయన మొదటినుంచీ శ్రీమతి ఇందిరా గాంధికి, ఆమె కుటుంబానికి విధేయులుగా వున్నారు. కష్టకాలంలోకూడా ఆ కుటుంబాన్ని విడిచిపెట్టలేదు. కాబట్టి శ్రీ పి.వి. నరసింహారావును తీసివేసి రాష్ట్రంనుంచి మరొకరికి ఇచ్చే అవకాశం స్వల్పం.

అదేసమయంలో ఒకేరాష్ట్రం నుంచి పైగా కాంగ్రెసు ప్రతిపక్ష స్థానంలో వున్న రాష్ట్రం నుంచి పరిమితసంఖ్యలో సభ్యులు వున్న పార్లమెంటు బోర్డులో సభ్యత్వం ఇవ్వడం కష్టమైన విషయం. ఈ స్థితిలో కేంద్ర నాయకత్వం ఇప్పుడు పి.సి.సి. అధ్యక్షపదవికి ఇతర ప్రత్యామ్నాయాలని అన్వేషిస్తున్నట్లు తెలిసింది. కొత్తగా ఈ పదవికి వినిపిస్తున్న

—కొరకు 7వ పేజీలో


**జమీన్ రైతు**

**ప్రకటన రేటు పెంపు**

న్యూస్ ప్రింటు, ప్రింటింగు ఖర్చులు, నిర్వహణ వ్యయం, పోస్టేజి-అన్నీ విపరీతంగా పెరిగిపోయినాయి. అందువల్ల ప్రకటన రేటు పెంచక తప్పడంలేదు.

**1-8-1987 నుండి**

కాలం సెంటీమీటరుకు రూ 7-00 లు

చేయబడిందని మా ప్రకటనదార్లు గమనించ ప్రార్థన.

-మేనేజరు జ. రై.



# ఎస్. వి. ఏ.సి.

వెజిటేరియన్ రెస్టారెంట్

హోటల్ సింహపురి

రైల్వేస్టేషన్‌రోడ్డు - నెల్లూరు

ఎంత విన్నూతనము, విశిష్టమైనదో

మేము చెప్పనే అవసరంలేదు.

ఒకే ఒక్కసారి

మా సేవలందుకుంటే, అర్థమైపోతుంది!

హార్దికమైన ఆతిథ్యం, వినయపూర్వక సేవ

రుచికర పదార్థాలు, శుచికల్గిన వాతావరణం!

వెజిటబుల్ కబాబ్, పూరీబజ్జీ,

పన్నీర్ బటర్ మసాలా.

వంటి నార్త్ ఇండియన్ ఐటమ్స్ -

నోరూరించే ఆంధ్ర వంటకాలు....

ప్రయాణంలో అలసినవారిని సేదదీర్చే సేవా మందిరం

# ఎస్‌వి రెస్టారెంట్

( ఎయిర్ కండిషన్ )

### తాను, కృష్ణ భాయి భాయి అట

# రావు గోపాలరావు ప్లేటు ఫిరాయించాడు!

"మండలాధీశుడు" చిత్రాన్ని నిర్మించిన కృష్ణను పరోక్షంగా విమర్శించిన తెలుగుదేశం ఎం. పి. రావుగోపాలరావు తెలుగుదేశం పార్టీ అభిమాని మురళీమోహన్‌లు ఇప్పుడు కృష్ణ రూపొందించే వెంకటకర్మాపతి పిక్చర్స్‌వారి చిత్రంలో నటించనున్నారు. ఈ విషయం చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. ఇటీవల రావుగోపాలరావు పాత్రికేయులతో "శాసనసభ, లోకసభ ఎన్నికల సమయంలో కృష్ణగారు కాంగ్రెస్ తరపున, నేనూ, మురళీమోహన్ తెలుగుదేశం తరపునా, ఎన్నికల ప్రచారానికి వెళ్ళాం. ఆ పని ముగించుకుని తిరిగి రాగానే అవన్నీ పక్కకు నెట్టి, మామూలుగానే మసలుకునేవాళ్ళం. గతంలో వరదబాధితుల సహాయనిధిని కొందరు స్వార్థపరులు రాష్ట్ర గవర్నర్‌కు అందజేశారు. కాని, కళాకారుడైన ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుకు అందజేసి ఉంటే బాగుండేదని మా వాదన. అంతేకాని, కళాకారులమైన మా అందరి మధ్య ఏ పొరపొచ్చాలు లేవు. అయితే, ఇటీవల దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్య మండలి ఎన్నికలను మున్సిపల్ ఎన్నికల కంటే హీనంగా తయారుచేశారు. చిత్ర పరిశ్రమలో తెలుగువారి ఆధిపత్యం ఎక్కువయిందంటూ చలనచిత్ర ప్రముఖులు, అనుభవజ్ఞులు, గౌరవనీయులు అయిన డి. వి. ఎస్. రాజుగారిపై కొందరు తెలుగువారే లేనిపోని అభాండాలువేసి, నానా కంపుచేసి పెట్టారు. ఇదిచాల దురదృష్టకరమైన విషయం. అంతేకాక ఆ ఎన్నికలకు ఎంతో ప్రాముఖ్యమిచ్చి, ఒక దినపత్రిక ఆ తర్వాత అసలు ఆ "విషయాన్నే విస్మరించింది," అన్నారు "ఉదయం" దినపత్రిక పేరును పేర్కొనకుండా!

### ఎం. ఎస్. రెడ్డి సమర్పించే "ఆహుతి" చిత్రం ఈ నెలలోనే విడుదల

సహజకవి ఎం. ఎస్. రెడ్డి సమర్పణలో ఆయన తనయుడు ఎం. శ్యాంప్రసాద్‌రెడ్డి నిర్మించిన ఎం. ఎస్. ఆర్ట్ మూవీస్ "ఆహుతి" చిత్రం హైదరాబాద్‌లో కేవలం 21 రోజుల షెడ్యూల్లోనే షూటింగ్ పూర్తి చేసుకుంది. ఒక కామాంధుడి మాయమాటలకు మోసపోయిన ఓ అబల గర్భం ధరిస్తుంది. మాంగల్యానికి నోచుకోలేని ఆ అభాగ్యురాలు చివరికి తన లాయర్‌వృత్తిని చేపట్టి, సంఘంలో ఎదురీదుతూ తన రక్షణకోసమే జీవిస్తూంటుంది. ఆమె జీవితానికి చేయూత నివ్వ

### సినిమా
◆ ◆ ◆
మా మద్రాసు ప్రతినిధి

బోయిన ఓ పత్రికా ప్రముఖుని మీదికి విధి విసిరిన అగ్నిజ్వాలలకు ఆహుతి కావలసి వస్తుంది. అందుకే ఈ కథ రసభరితమైన చిత్రానికి "ఆహుతి" అని పేరు పెట్టారు. రాజశేఖర్, జీవిత, గోపి, ఎ. జె. వి. ప్రసాద్, భానుప్రకాష్, మోహనకృష్ణ, కె. ఎల్. ప్రసాద్, జె.వి. సుబ్బారావు, తలసాని కృష్ణారావు, హైదరాబాద్‌లోని కళాకారులు పాల్గొన్నారు. కథ: ఎం. ఎస్. ఆర్ట్ మూవీస్ యూనిట్, మాటలు: గణేష్ పాత్రో, పాటలు: మల్లెమాల, సంగీతం: సత్యం, కెమెరా: కె. ఎస్. హరి, కళ: సూర్యకుమార్, నృత్యం: మార్తాండ్, కో డైరెక్టర్: వడ్డి రామానుజం, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: మల్లు వెంకటరెడ్డి, నిర్మాణ నిర్వహణ: ఎం. ఎస్. కుమార్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సాయిరత్న.

### మరో నెల్లూరీయుల చిత్రం "నీ గుండెల సవ్వడి" లో

రాజశిల్పికుమార్ సారథ్యంలో నూతన తారాగణంతో, తక్కువ బడ్జెట్‌లో చిత్రాంజలి మూవీస్ అనే సంస్థ "నీ గుండెల సవ్వడి" అనే కామెడీతో పండిన ప్రేమకథను నిర్మిస్తోంది. గుంటూరు జిల్లా పెదనందిపాడువద్దగల అరవపల్లి గార్డెన్స్‌లో పదిరోజులపాటు జరిగిన మొదటి షెడ్యూల్‌లో అరవైశాతం చిత్రం తయారైంది. ఆగస్టు 15 ప్రాంతాల్లో పాటలను హైదరాబాద్‌లో రికార్డ్

—కొరవ 11 వ పేజీలో



'కృష్ణలీల'లో కళ్యాణ చక్రవర్తి

# మంచికథను తెలుగు సినిమా మూసలో క్రుమ్మరించి వెగటుకల్గించారు

# రాము

### చిత్రసమీక్ష
★
గిద్దలూరు గోపాలరావు

మంచి సినిమాలు తీసి వాటివల్ల మంచి పేరు గడించి, ఆర్థికబలం, స్థానబలం, ప్రేక్షకుల అభిమానం అపారంగా సమకూర్చుకున్న సంస్థలుగూడా ఈనాడు మంచి సినిమాల నిర్మాణం మరచిపోయి మూసధోరణిలో సాదా సినిమాల మోజులో పడిపోయాయి. ఇది కళామతల్లికి వెన్నుపోటు పొడవడమే అవుతుంది. చన్నుపాలుత్రాగి రొమ్ము గుద్దినట్లే అవుతుంది.

సురేష్ ప్రొడక్షన్స్ అధినేత డి. రామానాయుడు నిర్మించిన సినిమా "రాము" సదరు సంస్థపేరును కించపరచకపోయినా ఆ సంస్థ స్థాయిని నిలబెట్ట గలిగిందిగాలేదు.

గుహనాధన్ వ్రాసిన కథ కుటుంబ కథే అయినా యావత్తు కుటుంబము చిల్లర మల్లర విషయాల్లో అంటే స్మగ్లింగు, గంజాయి రవాణా రాజకీయరంగం వగైరాల్లో తలమునకలు కావడంతో కథ చప్పదేలిపోయింది.


కుటుంబ పరిధిలో కథ నడిచినంత వరకు ఆమోదయోగ్యంగా వుంది. అదిదాటి ఫక్తు తెలుగుసినిమా ఫక్కీ లోకి అడుగుపెట్టడం ఆక్షేపణకరంగావుంది.

ఒక మూగ పిల్లవాడు, ఇతను పెద్దవాడై రాము (బాలకృష్ణ) అవుతాడు; భూపతి (సత్యనారాయణ) అనే రాజకీయనాయకుడి అత్యాచారాలు, గంజాయి స్మగ్లింగు ఇత్యాదులను, తాను నడుపుతున్న దినపత్రికలో గాయత్రి ప్రచురించడం. భూపతి ఆమెపై కసిసాధించడం ఆమె కుమారులను, అల్లుడ్ని తన స్వాధీనంలో పెట్టుకొని తాగించడం, వారిచేత స్మగ్లింగ్ చెయ్యించడం, భూపతి కుమారుడు గాయత్రి రెండవ కుమార్తెను మానభంగం చెయ్యబోవటం, గాయత్రి భర్తను (జగ్గయ్య) భూపతి చంపించడం గాయత్రి కుటుంబ సభ్యులంతా ఒక భూతగృహంలోవుంచి హింసించడం, రాము వెళ్ళి ఫైటింగులుచేసి భూపతిని అతని అనుచరులను హతమార్చడం, ఇవంతా కుటుంబ కథను కలుషితం చేశాయి. ఇందులో ప్రతిఒక్క అంశము పాతదికావటంతో బోరుకొట్టింది.

కుటుంబ పరిధిలో వున్నకథకు చెందిన కొన్ని విషయాల్లో దర్శకుడు వై. నాగేశ్వరరావు తన ఊహాశక్తిని కనబరిచాడు. చిత్రం ప్రారంభంలో ఒక మూగకుర్రవాడు, గాయత్రి కుటుంబ సభ్యులు తినబోయే ఆహారంలో విషం కలిపివుందని అతని మూగభాషలో చెప్పడం, అది వారికి అర్థంకాపోవ

—కొరవ 11 పేజీలో

విషాన్నం ప్రమాదాన్నుంచి గాయత్రి (శారద) కుటుంబ సభ్యులను తప్పించడం అందుకు కృతజ్ఞతగా గాయత్రి ఆ కుర్రవాణ్ణి తన కొడుకులకన్నా అధికంగా పెంచడం, అతని మూగతనాన్ని బాగు చేయించడం, పెరిగి పెద్దయ్యాక ఇంటి పెత్తనమంతా అతనికే అప్పగించటం, కులాంతర వివాహంతో విడిపోయిన గాయత్రి పెద్దకూతుర్ని, అల్లుడ్ని రాము జోక్యంతో గాయత్రి తన ఇంట్లో వుంచుకోవడం, రాము పెత్తనాన్ని సహించని అల్లుడు (సుధాకర్) గాయత్రి ఇద్దరు కుమారులను ఆమె పైకి రెచ్చగొట్టడం, రాముని గాయత్రి ఇంట్లోంచి వెళ్ళగొట్టడం, గాయత్రి మొత్తం కుటుంబం ప్రాణాపాయంలో వున్నప్పుడు రాము కాపాడడం, అందరి మనస్పర్థలు విడగొట్టి అందరినీ ఒకటి చేయడం, ఇంత వరకు కుటుంబకథగా రూపొందిందిగా వుంది. మంచికొడిలేకుండా నడుస్తోంది. కాని.



ఈ గొప్ప అవకాశం కొద్దిరోజులు మాత్రమే!
రూ. 200 లకు వస్తువులు కొనండి! ఉచిత బహుమతులు పొందండి!
ప్రథమబహుమతి: ఇండోసుజికి మోటార్ సైకిల్
ద్వితీయబహుమతి: క్రౌన్ T.V.
తృతీయబహుమతి: సుమిత్ మిక్సీ
తే. 31-8-87
Raymond's ఆథరైజ్డ్ షోరూం
విమల్ సిల్క్ హౌస్
కాపువీధి * నెల్లూరు-524001.

# కిన్నెరసాని వస్తూందమ్మో....
# యెన్నెల పైటేసి...

శుభప్రారంభం

10 ఆగస్టు 1987

మధ్యాహ్నం

12-10 నుండి 12-40 మధ్య



ప్రారంభకులు :

శ్రీ దేగా నారసింహారెడ్డి

నెల్లూరుజిల్లా ప్రజాపరిషత్ ఛేర్మన్

ముఖ్య అతిధి

శ్రీ టి. రమేష్‌రెడ్డి

నెల్లూరు మునిసిపల్ ఛేర్మన్

'కిన్నెర' నెల్లూరీయులందరిదీ-
నెల్లూరీయుల సేవకై రానున్నది!

# కిన్నెర రెస్టారెంట్ ఏ.సి.

శాకాహార, మాంసాహార భోజనశాల

హోటల్ చిన్ని ఇంటర్నేషనల్ ఆవరణం

శ్రీనివాసమహల్ దగ్గర-నెల్లూరు-524 001

'కిన్నెర'

నిలవాలి కలకాలం...
నిత్యకల్యాణశోభ వెలారుస్తూ...
నెల్లూరీయులకు సేవలందిస్తూ...
ప్రతిరోజూ పసందైన విందులుచేస్తూ...



కోకిల బార్ అండ్ రెస్టారెంట్ ఏ.సి.

నెల్లూరు


Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore-524001